MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

సోమవారం 29-06-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



3లో

**రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..**

## ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు..!!

- సర్పంచ్, కార్యదర్శి చొరవతో సమస్యపై ప్రత్యేక దృష్టి
- 24 గంటల్లోనే సమస్య పరిష్కారం
- గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రజాప్రతినిధుల హామీ

3లో

# బ్యాగుల మోత.. ఫీజుల వాత

**చిన్నారుల వీపుపై పుస్తకాల బరువు... తల్లిదండ్రుల భుజాలపై ఫీజుల భారం**

**హక్కుగా ఉండాల్సిన విద్య నేడు వ్యాపారంగా మారింది .**

**భారమైన బ్యాగులు, భరించలేని ఫీజుల మధ్య బాల్యం నలిగిపోతోంది.**

ఉమ్మడి నల్గొండ జిల్లా, జూన్ 28(క్రైమ్ మిర్రర్):

తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త యూనిఫారాలు, కొత్త పుస్తకాలు, కొత్త ఆశలతో చిన్నారులు బడిబాట పట్టారు. ఎటు చూసినా సందడి కనిపిస్తోంది. కానీ ఆ చిరునవ్వుల వెనుక ఒక చేదు వాస్తవం దాగి ఉంది. పిల్లల వీపుపై పుస్తకాల భారం. తల్లిదండ్రుల భుజాలపై ఫీజుల భారం. ఒకప్పుడు బడికి వెళ్లడం పిల్లలకు పండుగ. ఇప్పుడు అనేక కుటుంబాలకు అది ఆర్థిక, మానసిక ఒత్తిడికి ప్రతీకగా మారుతోంది. పిల్లలు భారమైన బ్యాగులతో వంగిపోతుంటే, తల్లిదండ్రులు పెరుగుతున్న ఫీజుల కోసం అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. ఈ రెండు భారాల మధ్య నలిగిపోతున్నది బాల్యమే.


### భారంలేని బాల్యమే దేశ భవిష్యత్తు

పిల్లల చేతిలో పుస్తకం ఉండాలి. కానీ అది వారి బాల్యాన్ని మోసే భారంగా మారకూడదు. తల్లిదండ్రులు విద్య కోసం ఖర్చు చేయాలి. కానీ అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి రావద్దు. విద్య అనేది మార్కులు తయారుచేసే పరిశ్రమ కాదు. మనుషులను తీర్చిద్దే ప్రక్రియ. బ్యాగుల బరువు తగ్గినప్పుడే, ఫీజుల భారం నియంత్రణలోకి వచ్చినప్పుడే, మార్కుల కంటే మానవీయ విలువలకు ప్రాధాన్యం పెరిగినప్పుడే నిజమైన విద్యా వ్యవస్థ ఏర్పడుతుంది. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది. ఆ భవిష్యత్తుకు పునాది భారంలేని బాల్యం. ఒత్తిడిలేని విద్య మాత్రమే..

### బ్యాగ్ బరువు బాల్యానికి శాపం

విద్యార్థి మోసే స్కూల్ బ్యాగ్ బరువు అతని శరీర బరువులో పది శాతానికి మించకూడదని పలు విద్యా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. అయినా అనేక పాఠశాలల్లో ఈ సూచనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రతిరోజూ పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, ప్రాజెక్ట్ ఫైళ్లతో చిన్నారులు అవసరానికి మించిన బరువు మోస్తున్నారు. చిన్న వయసులోనే వెన్నునొప్పి, మెడనొప్పి, భుజాల నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎదుగుదల దశలో వెన్నెముకపై అధిక ఒత్తిడి పడితే భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. టైం టేబుల్‌కు అనుగుణంగా పుస్తకాల వినియోగం, టర్మ్ వారీ పుస్తకాల విధానం, పాఠశాల లాకర్లు, డిజిటల్ పాఠ్యపుస్తకాల వంటి పరిష్కారాలు ఇంకా విస్తృతంగా అమలులోకి రాలేదు.

మిగతా 4లో



# పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలిద్దాం..

**ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి:**

**సర్పంచ్ మందుల నాగయ్య**

**గుడిబండ, జూన్ 28: క్రైమ్ మిర్రర్ :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గుడిబండ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచవచ్చని తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి



ప్రజలందరూ ఆరోగ్య శాఖ అధికారులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, వార్డు సభ్యుడు ఖాజా, డాక్టర్ నాగూర్ బీ, ఏఎన్ఎం చంద్రకళ, ఇందిరా, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** నాదర్గుల్ గవర్నమెంట్ హై స్కూల్ లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ?ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యులు మరియు సిబ్బంది కూడా పాల్గొని, ప్రజలకు అవగాహన కల్పించారు.



# రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.



# ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్,జూన్ 28,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశంను చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ..ధాన్యం కొనుగోళ్లు విజయవంతం కావడానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో రభి సీజన్లో 12 పీఏసీఎస్ సెంటర్స్, 18 ఐకెపి సెంటర్స్ లలో 4 ఎఫ్.పి.ఓ వారి ఆధ్వర్యంలో 4381 మంది రైతుల నుండి 5,98,239 క్వింటాల ధాన్యమును సేకరించి కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగినదని తెలిపారు. ధాన్యం కొరుగోలుకు సహకరించిన జిల్లా కలెక్టర్కు, జాయింట్ కలెక్టర్కు, జిల్లా పౌరసరపారాల శాఖ అధికారికి, చౌటుప్పల్ ఆర్డీవో,ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులకు,మండల వ్యవసాయ అధికారులకు,ఐకెపి,పిఎసిఎస్, ఎఫ్ పి ఓ లకు, రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెనగొని అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్‌లో పల్స్ పోలియో శిబిరం నిర్వహణ

**చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన జీఎం**

**ఆరోగ్యవంతమైన బాలలే దేశ భవిష్యత్తుకు పునాది**

**డెక్కన్ ఫ్యాక్టరీ జీఎం సవరం నాగ మల్లేశ్వరరావు**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకవీడు మండలం భవానిపురంలోని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్‌లో ప్రభుత్వం చేపట్టిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ సవరం నాగ మల్లేశ్వరరావు ఫ్యాక్టరీ ఓహెచ్‌సీ ఆసుపత్రిలో స్థానిక ఆశా కార్యకర్త వనజాక్షితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సవరం నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సున్నా నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఆరోగ్యవంతమైన బాలలే దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తల్లిదండ్రులు, చిన్నారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



# భూకంప బాధితుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు

**బాప్టిస్ట్ చర్చి పాస్టర్ యేసయ్య**

**కోదాడ జూన్ 28 క్రైమ్ మిర్రర్:** స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో వెనీజుల, ఆఫ్ఘనిస్తాన్ భూకంప బాధితుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ భూకంపాలు లక్షల మంది మరణించారని అనేకమంది శిధిలాలలో చిక్కుకొని ఉన్నారని రోడ్లమీద సహాయం కొరకు ఎదురుచూస్తున్నారు ఇలాంటివారి సహాయం కొరకు దేవుడు వీరి కుటుంబాలను ఆదరించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల మాజీ ఎంపీపీ శ్రీమతి యాతాకుల జ్యోతి మధుబాబు మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వంటిపాక జానకి ఎసయ్య కోటయ్య, జాన్ జగ్గు నాయక్ మోజస్ రాంబాబు స్రవంతి గురునాథ్ మేరమ్మ జ్యోతి స్టీఫెన్ కోటేశ్వరి నిర్మల అరుణ తదితరులు పాల్గొన్నారు





## ప్రియా,నికిత ల పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు అల్పాహార వితరణ

**ఎల్బీనగర్ జూన్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో, సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు సంజయ్ ధనావత్ కుమార్తెలు ప్రియా, నికిత ల జన్మదినం సందర్భంగా అనాధ పిల్లలకు అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనాధ చిన్నారులతో కేక్ కట్ చేయించి ప్రియ,నికిత లకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రియా, నికిత లకు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఉన్నత విద్య, అభివృద్ధి మరియు ఉజ్వల భవిష్యత్తును ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. మీ ఇంట్లో కూడా పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, వర్ధంతి లేదా ఇతర ఎలాంటి శుభకార్యాల సందర్భాలలో పేద, అనాధ విద్యార్థులకు ఒకపూట భోజనం లేదా అల్పాహారం దించాలనుకుంటే మా సేవా సమితి ని దయచేసి సంప్రదించాలి అని కపిల్ కుమార్ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు. ఈ అల్పాహార వితరణ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రారంభించిన

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమని మండల వైద్య అధికారి డాక్టర్ రవీనా తో కలిసి ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. అనంతరం చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడుతూ 0--5 ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా సమీప పోలియో కేంద్రానికి తమ చిన్నారులను తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పల్లె మల్లా రెడ్డి, వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి గౌడ్, సూరేపల్లి వెంకటేష్, సబవత్ రఘునాయక్,సింగపంగా ప్రశాంతి రమేష్, చిలువేరు రమాదేవి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రాహిమ్ షరీఫ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్యా నాయక్, బిజెపి నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ,బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, విలేకర్ సింగం కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, వడ్డేపల్లి శివప్రసాద్,యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, వినుకొండ అజయ్, నీహాల్, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు,పాల్గొన్నారు.



# ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు..!!

- సర్పంచ్, కార్యదర్శి చొరవతో సమస్యపై ప్రత్యేక దృష్టి
- 24 గంటల్లోనే సమస్య పరిష్కారం
- గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ప్రజాప్రతినిధుల హామీ



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** సూరారం గ్రామంలోని ఓ కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో సరిపడా మంచి నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ వార్డ్ సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసుల సమస్యను వెంటనే గుర్తించిన వార్డ్ సభ్యులు సంబంధిత అధికారులకు సమాచారం అందించి, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు.

**సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

కాలనీలో నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించడం, పైపులైన్లలో ఉన్న లోపాలను గుర్తించడం, అవసరమైన మరమ్మతు పనులు చేపట్టడం, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసి, కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరించారు.

**ప్రజల నుంచి హర్షం..!!**

తాగునీటి సమస్య త్వరితగతిన పరిష్కారం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న వార్డ్ సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి, సర్పంచ్ మేకల శంకరమ్మ, కార్యదర్శి ప్రసాద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడం తమ బాధ్యత అని గ్రామ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్...



**కొండాపూర్ క్రైమ్. మిర్రర్ :** కొండాపూర్ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం బాధ్యత అని, ప్రభుత్వం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలియో అనేది చిన్నారుల్లో శాశ్వత అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకర వైరస్ వ్యాధి. అయితే, సమయానికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఉచితంగా పోలియో చుక్కలను అందిస్తోంది. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, జే. బలరాం యాదవ్, డా. రమేష్ గౌడ్, తిరుపతి యాదవ్, తోట వెంకటరమణ, మోదుగు ప్రసాద్ రావు, పుణ్యవతి, గిరి గౌడ్, కేశం కుమార్ ముదిరాజ్, సత్తిబాబు, నీలం లక్ష్మి నారాయణ ముదిరాజ్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, సయ్యద్ ఖాసీం, నాగరాజు, నరేష్, విజయ్, జహంగీర్, రఫియా బేగం, ప్రభాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కార్తికేయ డిజిటల్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా శ్రీ కార్తికేయ డిజిటల్ ఫ్లెక్స్ మరియు ప్రింటింగ్ వర్క్ షాప్ ను ప్రారంభించారు సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్స్ వర్క్ షాపు ప్రజలకు సరసమైన ధరలలో నాణ్యమైన ఫ్లెక్సీలను అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో షాప్ నిర్వాహకులు కైరంకొండ శీను, ధనుంజయ్ సర్పంచ్, పాలకవర్గానికి శాలువా కప్పి సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుగుల బాలకృష్ణ,వార్డు మెంబర్లు పందుల యాదయ్య గౌడ్, సూరపల్లి వెంకటేశం,చిలువేరు రమాదేవి శంకర్,సభావత్ రఘు నాయక్,సింగపంగా ప్రశాంతి రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండి రహీం షరీఫ్, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, విలేకర్ సింగం కృష్ణ,వడ్డేపల్లి శివప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ నాయక్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, వినుకొండ అజయ్, నీహాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు





# బ్యాగుల మోత.... ఫీజుల వాత





### ఫీజుల భారం కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి

విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మారుస్తున్నారనే విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ట్యూషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, డిజిటల్ క్లాస్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, రవాణా ఫీజు. పేర్లు మారుతున్నాయి. కానీ భారం మాత్రం తగ్గడం లేదు. పుస్తకాలు, యూనిఫారాలు, షూస్, బెల్ట్, స్టేషనరీని పాఠశాలలు సూచించిన దుకాణాల్లోనే కొనాలనే పరోక్ష ఒత్తిడి తల్లిదండ్రులపై మరింత భారం మోపుతోంది. మధ్యతరగతి కుటుంబాల నెలవారీ ఆదాయంలో పెద్ద భాగం విద్యకే వెచ్చించాల్సి వస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసి పిల్లలను చదివిస్తున్నాయి. విద్య భవిష్యత్తుకు పెట్టుబడే అయినా, అది అప్పుల భారంగా మారకూడదు.

### మార్కుల పోటీలో మాయమవుతున్న బాల్యం

ప్రస్తుత విద్యా వ్యవస్థలో జ్ఞానం కంటే మార్కులు, ర్యాంకులకే ప్రాధాన్యం పెరిగింది. ఎల్ కె జి నుంచే హోంవర్క్, కోచింగ్, ఫౌండేషన్ కోర్సుల పేరుతో చిన్నారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఆడుకోవాల్సిన వయసులో అసైన్ మెంట్లు. ప్రశ్నలు అడగాల్సిన వయసులో బట్టీ చదువులు. సృజనాత్మకంగా ఆలోచించాల్సిన సమయంలో పరీక్షల పరుగులు. ఇలా బాల్యం క్రమంగా కనుమరుగవుతోంది. విద్య అంటే కేవలం మార్కులు కాదు. ఆలోచించే శక్తి, సమస్యలు పరిష్కరించే నైపుణ్యం, సృజనాత్మకత, మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే ప్రక్రియ. కానీ నేటి పోటీ ప్రపంచంలో ఈ మూల సూత్రం మరుగున పడుతోంది.

### పర్యవేక్షణే పరిష్కారం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల, డిజిటల్ తరగతులు, ఆధునిక బోధన, నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. అదే సమయంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ, బ్యాగుల బరువు, హోంవర్క్ పరిమితి, పుస్తకాల సంఖ్య వంటి అంశాలపై మరింత కఠిన పర్యవేక్షణ అవసరం. చట్టాలు రూపొందించడం మాత్రమే కాదు, అవి క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చే విధానాలు అమలు కావాలి.

### సమిష్టి బాధ్యతతోనే మార్పు

ప్రభుత్వం ఫీజు నియంత్రణ వ్యవస్థను పారదర్శకంగా అమలు చేయాలి. బ్యాగుల బరువుపై తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి. పాఠశాలలు విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాలి. టర్మ్ వారీ పుస్తకాల విధానం, లాకర్ సదుపాయం, డిజిటల్ లెర్నింగ్‌ను వేగంగా అమలు చేయాలి. హోంవర్క్, పరీక్షల ఒత్తిడి తగ్గించి ఆనందదాయక అభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలి. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలను వీడి వాటిని మంచి ప్రత్యామ్నాయంగా చూడాలి. పిల్లలను ఇతరులతో పోల్చకుండా వారి ఆసక్తులు, ప్రతిభ, సామర్థ్యాలను ప్రోత్సహించాలి. మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్ జూన్ 28 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** కొత్తపేట డివిజన్ పరిధిలోని ప్రజయ్ నివాస్ ఫేస్–1 లో ఉన్న బస్తీ దవాఖానలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, "పోలియో రహిత భారతదేశం నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి, ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా కాపాడవచ్చు అని అన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమానికి దూరం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వ ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజయ్ నివాస్ ఫేస్-- 1




అధ్యక్షులు రామారావు, లింగేశ్వర రావు, సురేష్, బీజేపీ నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీలో నిర్వహించిన పోలిక పోలియో కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ అనంతరం చిన్నారుల మంచి జీవితానికి పోలియో చుక్కలు చాలా అవసరం చిన్నారులు భవిష్యత్తులో ఎలాంటి రోగాలకు గురికాకుండా ఉండే విధంగా దోహదపడతాయిని తెలియజేశారు అలాగే పోలియోనుండి ఇన్ఫెక్షన్ వ్యాప్తిని తగ్గించడంలో సహాయం పడుతుందని సూచించారు కాబట్టి ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారుల అందరికీ వేయించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని తెలియజేశారు.

## సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ & డ్రైవ్..

300 మందిపై కేసులు...



**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడీసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 300 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 259 ద్విచక్ర వాహనదారులు, 06 ఆటోలు, 34 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---245 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,- 30 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, - 25 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (22.06.2026 -- 27.06.2026) లో 251 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 00 మందికి జరిమానా, జైలు శిక్ష, 00 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 251 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



## శిల్పారామం లో అలరించినా వారంతపు సాంస్కృతిక కార్యక్రమలు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారంతపు సాంస్కృతిక కార్యక్రమలలో భగంగా ఆదివారం సంధ్య రాజు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. భావములోన, హనుమాన్ చాలీసా, శంకరాభరణం, నర్తన, రామచంద్రయ్య, స్వగతం కృష్ణ మొదలైన అంశలను వెంకట్ గంగాధర్, లక్ష్మి, అదితి, వామిక, కీర్తిక, హాసిని, ఆధ్య, వర్షిత, శ్రీ అనఘ, ధృతి, జాహ్నవి మొదలైన వారు ప్రదర్శించారు.

## పల్స్ పోలీయో కార్యక్రమంలో పాల్గొన్న పారాలీగల్ వాలంటిర్



**ఆత్మకూరు(ఎం),జూన్28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఆవరణలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నీడ్స్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షులు మరియు పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలకు పోలీయో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీస్ ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ ,సరిత ,పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### పోలియోపై నిరంతరంగా పోరాటం

**ఆత్మకూరు (ఎం), జూన్ 28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఆదివారం తేదీ:28-06-2026 రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో




సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సున్న నుంచి ఐదు సంవత్సరాల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా 2 పోలీయో చుక్కలు వేయించాలి అని అన్నారు. ఆరోగ్య వంతులైన భారత నిర్మాణానికి మనమంతా భాగస్వాములు అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఆశాకార్యకర్త రాచమల్ల రజిత, చిన్నారులతో వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అయోధ్య విషయంలో మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు.

### రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాల ఆరోపణలు.

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** పెగడపెల్లి:అయోధ్య రామ మందిరం విషయంలో 200 కోట్లు అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ స్వార్థంతో భక్తులలో అయోమయం సృష్టించడానికి మాత్రమేనని రాముడు లేడు రామాయణం లేదు అంతా మిథ్య అంటూ సుప్రీంకోర్టులో వందలాది అఫిడవిట్లు దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీకి అయోధ్య రామ మందిరం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. గతంలో రాముడు ఒక కల్పిత పాత్ర అని ఆయన అసలు లేనే లేడని రామ మందిర నిర్మాణాన్ని దశాబ్దాల పాటు అడ్డుకున్న పార్టీలు ఇప్పుడు హిందువుల విశ్వాసాల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ,అమిత్ షా,యోగి ఆదిత్యనాథ్ ల నేతృత్వంలో కోట్లాది హిందువుల శతాబ్దాల కల నెరవేరితే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ఒకపక్క ఏ చిన్న లోపం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ చౌకబారు విమర్శలు చేయడం సరికాదన్నారు. సమగ్ర దర్యాప్తు కొరకు ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసిందని విచారణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరగాలనే ఉద్దేశంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చెంపత్ రాయ్ మరియు ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా నైతిక బాధ్యత వహిస్తూ తమ తమ పదవులకు రాజీనామా చేసిన విషయాన్ని ప్రతిపక్ష పార్టీ నాయకులు గుర్తెరగాలని అన్నారు. అయోధ్యలోని రామ మందిరానికి భక్తులు సమర్పించిన కానుకలు లాకర్లలో భద్రంగానే ఉన్నాయని రామతీర్థ క్షేత్ర ట్రస్టు ప్రకటించినప్పటికీని విచారణను ప్రభావితం చేయకూడదని ఉన్నతమైన విలువలతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పరచిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలకు ప్రతిపక్షాలు పాల్పడుతున్నాయని అన్నారు. రాముడి అక్షింతలను రేషన్ బియ్యం తో పోల్చిన జైశ్రీరామ్ అంటే పై నుండి డబ్బులు వస్తాయా అని ప్రశ్నించి హిందూ దేవి దేవతలను హింసవాదులతో పోల్చి కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి అయోధ్య రామ మందిరం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు వరద రాము బిజెవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజంగా మార్చడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలి: సర్పంచ్ రమాదేవి

### మునుగోడులో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం

### పోలియోకేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్, వైద్యాధికారి



**మునుగోడు క్రైమ్ మిర్రర్,(జూన్ 28):** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరు తమ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మునుగోడు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆమె స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. సమాజాన్ని పోలియో రహితంగా మార్చేందుకు తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకురావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నర్మద మాట్లాడుతూ మండలంలో ఒక చిన్నారి కూడా కలవకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పోలియో చుక్కలు అందేలా వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు శ్రమిస్తున్నారని తెలిపారు. పారే చుక్కలు పిల్లల భవిష్యత్తుకు రక్షణ కవచమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అబ్బనగొని బాలకృష్ణ, ధోమ్మాటి రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో రహిత భవిష్యత్తుకు ముందడుగు

### సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్ 28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం ఆదివారం రోజు సర్పంచుల ఫోరమ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఇది బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం. 0- 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా 2 పోలియో చుక్కలు వేయించండి పోలియోపై విజయం సాదిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, ఆశ వర్కర్ ఎర్ర స్వరూప, వార్డ్ మెంబర్లు మెట్టు జితేందర్ రెడ్డి, దుర్గం మల్లేష్ యాదవ్, కావటి స్వామి, దుర్గం యాదిమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి బిడ్డకు పల్స్ పోలియో చుక్కలు రక్షణ కవచం

**మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, జూన్ 28, క్రైమ్ మిర్రర్ :** పల్స్ పోలియో చుక్కలు ప్రతి బిడ్డకు రక్షణ కవచంలా ఉపయోగపడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉప వైద్యాధికారి డా. సుమన్ కళ్యాణ్ పర్యవేక్షణలో తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సి.హెచ్. కాటం రాజు గఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 52 పోలియో కేంద్రాల్లో, 31 హై-రిస్క్ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారి చేతులు మీదుగా ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఏదైనా కారణంతో ఈరోజు పోలియో చుక్కలు వేయించని చిన్నారులకు సోమ,మంగళవారాలలో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని, ఇట్టి అవకాశాన్ని తల్లిదండ్రులు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆదివారం మండల వ్యాప్తంగా 6795 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని డా. సి. హెచ్.కాటం రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు హన్మబాయి, బత్తుల జయమ్మ , పాక చిరంజీవి, కోనసం రాకేష్ రెడ్డి, చింతల ఉమామహేశ్వరి, ఆరోగ్య సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఎం. ఎల్. హెచ్. పి.లు,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను నమ్మకండి: 'అంజనీపుత్ర' చైర్మన్ గుర్రాల శ్రీధర్

**మంచిర్యాల,జూన్ 28 (క్రైమ్ మిర్రర్):** తమ సంస్థ ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని 'అంజనీపుత్ర' రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తమ సంస్థపై వస్తున్న ఫేక్ వార్తలపై ఆయన ఆదివారం ఒక ప్రకటనలో స్పందించారు.డిజిటల్ తెర వెనుక దాక్కుని నీచమైన కుట్రలు పన్నుతూ, దుష్ప్రచారాలకు పాల్పడుతున్న బ్లాక్‌మెయిలర్లకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాము, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా కేవలం నమ్మకమే పెట్టుబడిగా రియల్ ఎస్టేట్ రంగంలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, భూపాలపల్లి జిల్లాలు, పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోనూ తమ వ్యాపారాలు విస్తరించి ఉన్నాయని పేర్కొన్నారు.సంస్థ మార్కెట్ సామ్రాజ్యాన్ని, ప్రజల్లో తమకున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కొందరు ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెరలేపారని మండిపడ్డారు. చట్టపరమైన నిబంధనల ప్రకారమే నివాస స్థలాల (వెంచర్లు) కొనుగోలు, పక్కాగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేస్తున్నామని ఆయన వివరించారు. ఖాతాదారుల ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేస్తున్న తమ సంస్థపై వస్తున్న నిరాధారమైన వార్తలను ఏజెంట్లు, కస్టమర్లు ఎవరూ నమ్మవద్దని




విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల నమ్మకమే తమ బలమని,వారి నమ్మకానికి ఎన్నటికీ డోకా ఉండదని భరోసా ఇచ్చారు.తమ సంస్థపై ఫేక్ న్యూస్ క్రియేట్ చేసిన వారితో పాటు, వాస్తవాలు తెలుసుకోకుండా వాటిని వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేస్తున్న వారిని కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. దుష్ప్రచారం చేస్తున్న వారి వివరాలు ఇప్పటికే సేకరించామని, ఉన్నతాధికారులకు దీనిపై ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. మానవ హక్కుల భంగం, ప్రతిష్టకు భంగం కలిగించినందుకు గానూ సదరు వ్యక్తులపై కోర్టులో కేసులు వేసి, కోట్ల రూపాయల నష్టపరిహారం దావా వేసేందుకు న్యాయపరంగా ముందుకు వెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

**రామకృష్ణాపూర్‌లో డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల విస్తృత తనిఖీలు**

**సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం: ఎస్సై జాడీ శ్రీధర్**

**రామకృష్ణాపూర్ జూన్ 28(క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్ పట్టణాన్ని గంజాయి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై జాడీ శ్రీధర్ మాట్లాడుతూ.. యువత భవిష్యత్తును, కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న గంజాయి మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. పట్టణంలో ఎక్కడైనా గంజాయి విక్రయించినా, సేవించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 'ఈగల్ ఫోర్స్'ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా నిఘా ముమ్మరం చేసిందని వివరించారు. ఇప్పటికే పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన



కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై జాడీ శ్రీధర్ పిలుపునిచ్చారు.



# పోలియో 2 చుక్కలు వేసి ప్రారంభించిన సర్పంచులు

**ఆత్మకూరు(ఎం)జూన్28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి,పల్లెపహాడు గ్రామాల్లో పంచాయతీ పరిధిలో సర్పంచులు కొంగరి యాదగిరి, సుంకరి మంజుల పరుశురాములుల సమక్షంలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు బాల బాలికలకు పోలియో చుక్కలు వేయించడం జరిగింది. చిన్నారుల తల్లితండ్రులు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అని సర్పంచులు యాదగిరి, మంజులలు ఆయాగ్రామాల ప్రజలకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గ్రామ పంచాయతీ పాలక వర్గం,వైద్య ఆరోగ్య సిబ్బంది,గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రెగ్నెన్సీని వాయిదా వేస్తున్నారా?: గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య రెడ్డి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** దేశంలోని చాలా జంటలు కెరీర్ లేదా పర్సనల్ గోల్స్ కోసం పిల్లలు కనడాన్ని వాయిదా వేస్తుంటాయని శంకర్‌పల్లి మెగా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ చైతన్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వయసు పెరిగే కొద్దీ పురుషులు, మహిళల్లో ఫెర్టిలిటీ తగ్గిపోతుందని హెచ్చరించారు. మహిళల్లో 30 ఏళ్లు దాటాక ఎగ్స్ సంఖ్య, క్వాలిటీ తగ్గి పోతాయన్నారు. దీంతో ప్రెగ్నెన్సీలో సమస్యలు రావొచ్చని చెబుతున్నారు. 30 ఏళ్లలోపే ఫెర్టిలిటీ హెల్త్ చెక్ చేసుకొని అందుకు తగినట్లు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. అపాయింట్మెంట్ కొరకు ఈ (9000066335) నెంబర్ ద్వారా సంప్రదించాలని డాక్టర్ చైతన్య రెడ్డి కోరారు.

# పోలియో చుక్కల కార్యక్రమంలో సర్పంచ్ కాటం వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పెద్దకాపర్తి కాటంవెంకటేశం (సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు) ప్రైమరీ స్కూల్ ఎస్సీ కాలనీలో ప్రారంభించినారు చిన్నారులకు ప్రతి ఒక్కరికి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ పోలియో చుక్కలు క్రమం తప్పకుండా వేయించాలి పోలియో రహిత గ్రామంగా చూడాలి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒర్సు సైదులు దేవస్థానం డైరెక్టర్ ఏర్పు నరసింహ సాగర్ల నాగరాజు జిల్లా ప్రశాంత్ తేల్జూరి నరసింహ వార్డు సభ్యులు అందాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ వేదికపై మరో చరిత్ర సృష్టించిన డా. కొప్పుల విజయ్ కుమార్

**మానవతా సేవ, న్యాయ సేవ, సామజిక సేవా రంగాల్లో ఒకేసారి ఏడు వరల్డ్ రికార్డ్స్**




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** అంతర్జాతీయ అచీవ్‌మెంట్ అవార్డ్స్ కార్యక్రమంలో ఏడు ప్రపంచ రికార్డులు సాధించిన ఘనతకు సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్, న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ ని ప్రముఖులు సత్కరించారు. తమిళనాడులోని హోసూర్ పట్టణంలో న్యాయరంగం, మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక, ప్రజాసేవలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా వివిధ అంతర్జాతీయ సంస్థల నుండి వరుసగా ఏడు ప్రపంచ రికార్డులు లభించడం విశేషం. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ డా. కొప్పుల విజయ్ కుమార్ సాధించిన ఈ అరుదైన ఘనత యువతకు ఆదర్శప్రాయమని, దేశానికి మరియు తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమని అభినందించారు. అవార్డులను స్వీకరిస్తూ డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ గుర్తింపు తన వ్యక్తిగత విజయమే కాకుండా న్యాయం, మానవ హక్కులు, సామాజిక సేవ పట్ల తన నిబద్ధతకు లభించిన గౌరవమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. "సేవే నా లక్ష్యం... న్యాయమే నా మార్గం... ప్రపంచ గుర్తింపే నా బాధ్యతకు నిదర్శనం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ ప్రతినిధులు, అమెరికన్ విస్డం పీస్ యూనివర్సిటీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

**పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్**



**రామకృష్ణాపూర్ జూన్ 28:(క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డులో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతంగా ఎదగాలంటే తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. దేశం పోలియో రహితంగా నిలవడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందిని అభినందించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో వారి సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలియోపై ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. "రెండు చుక్కలు... జీవితాంతం రక్షణ" అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భీమ మల్లేష్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొట్టె సుధాకర్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు..చిన్నారుల భవిష్యత్తుకు భరోసా



**యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్.**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** పోలియో మహమ్మారిని దేశం నుంచి పూర్తిగా తరిమికొట్టాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం, యరుగండ్లపల్లి గ్రామంలో ఆదివారం విజయవంతంగా జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ... పోలియో చుక్కలు కేవలం రెండు చుక్కల మందు కాదు, అవి మన చిన్నారుల నిండు జీవితానికి భరోసా అన్నారు. పోలియో అనేది ఒకసారి వస్తే జీవితాంతం అంగవైకల్యానికి గురిచేసే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనికి మందు లేదు, నివారణ ఒక్కటే మార్గమని, అదే ఈ పోలియో చుక్కలు" అని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ చుక్కలను 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా వేయించాలన్నారు. ఒక బిడ్డ కూడా మిస్ కాకుండా ప్రతి తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మన గ్రామాన్ని, మన దేశాన్ని పోలియో రహితంగా మార్చడం మనందరి బాధ్యతన్నారు. రెగ్యులర్ వ్యాక్సినేషన్ వేయించుకున్న పిల్లలకు కూడా, ఈ అదనపు డోసు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. అనంతరం ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఎఎన్ఎంలు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో

**సర్పంచ్ రేగులగడ్డ స్వామి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** బోయగుబ్బ – మొగిలిదొరి (చిట్యాల మండలం):జాతీయ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా బోయగుబ్బ మరియు మొగిలిదొరి గ్రామాల్లో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి స్వయంగా పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేగులగడ్డ స్వామి మాట్లాడుతూ.. "పోలియో మహమ్మారి నుండి మన పిల్లలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారికి ఈ రెండు చుక్కల మందును వేయించి పోలియో రహిత సమాజ స్థాపనకు సహకరించాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి అరుంధతి ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి రెడ్డి



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం సందర్భంగా వైద్య సిబ్బంది కొరతతో, ఆశా వర్కర్లు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ(ఎ.×.=) కార్యక్రమంలో నిమగ్నమైనందున ఈ విషయం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి రాగా తన సొంత అరుంధతి ఆసుపత్రి నుండి వైద్య సిబ్బందిని పల్స్ పోలియో కార్యక్రమనికి ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని పంపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి ఆశ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. మల్కాజిగిరి డివిజన్, రాజీవ్ గాంధీ నగర్, 5 సం, లోపు చిన్నారుల అందరికి పోలియో చుక్కలు కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ వందేమాతరం సామాజిక భవనంలో ఏర్పాటుచేసిన శిబిరాని సందర్శించి పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ పోలియో రహిత భారతం కోసం మన అందరి బాధ్యతగా భావించి, మన చిన్నారుల అందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రదీప్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# వెనుగుమట్ల గ్రామ శివారులో విషాదం: ఒర్రెలో పడి వ్యక్తి మృతి...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ఓర్రెలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి గొల్లపల్లి ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన దూడ నరసయ్య అలియాస్ బుల్లయ్య (55, ఎస్సీ-మాదిగ) అనే వ్యక్తి, జూన్ 23, 2026న బ్యాండ్ వాయించే పని నిమిత్తం వెనుగుమట్ల గ్రామానికి వెళ్లాడు. పని ముగించుకుని అదే రోజు సాయంత్రం సుమారు 7:00 గంటల సమయంలో తిరిగి తన స్వగ్రామమైన యశ్వంతరావుపేటకు కాలినడకన బయలుదేరాడు. మార్గమధ్యలో వెనుగుమట్ల గ్రామ శివారులోని ఓర్రె వద్దకు రాగానే, ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోవడంతో నరసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని భార్య దూడ ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# సిరి స్టోన్ మెటల్ క్రషర్ ప్రారంభించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్28/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సిరి స్టోన్ మెటల్ క్రషర్" ను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు నకిరేకల్ ఎమ్మెల్యే, ఆలేరు ఎమ్మెల్యే వేముల వీరేశం,బీర్ల అయిలయ్య భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిళప్రారంభించారు. అనంతరం కంపెనీ డైరెక్టర్ సిరిగిరెడ్డి సంజీవ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వారితో మార్కెట్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,మండల నాయకులు, గ్రామ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.



# పోలియో చుక్కల కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లోని స్థానిక బస్టాండ్ నందు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు చుట్టుపక్కల ఉన్న మహిళలు వారి పిల్లలని తీసుకొని వచ్చి పోలియో చుక్కలను వేయించారు బస్టాండ్ లో బస్సుల కోసం వేచి ఉన్న మహిళలను సైతం వాళ్ల పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు.



# సిపిఎం మండల నాయకుల ముందస్తు అరెస్ట్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఆదివారం నాడు సిపిఎం ఇతర ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్రంగా ఖండించారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు తెల్లవారు జామున సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతిసారి ప్రతిపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి,అవిశెట్టి నర్సింహా,చిర్రబోయిన గట్టయ్య తదితరులు ఉన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత కొనసాగించాలి

**స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్**



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గత 26 సంవత్సరాలుగా ఈ దేశ సేవలో వివిధ హోదాలలో పనిచేస్తూ ఎంతో మంది బడుగు బలహీన వర్గాల నక్సల్స్ ను జనజీవ స్రవంతిలో కలిపిన మేధావి, ఎంతోమంది విద్యార్థులకు గురుకులాల సెక్రటరీగా ఉంటూ ఇంజనీర్లుగా డాక్టర్లుగా విదేశాలలో చదువుకునే విధంగా ప్రోత్సాహం అందించిన గురువు. అలాంటి వ్యక్తిపై ఈ రోజు రేవంత్ రెడ్డి కక్షపూరితంగా రాజకీయ కుట్రతో ఆ రోజు ఉన్న ప్రభుత్వాలు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ఉన్న త్రెట్టును దృష్టిలో ఉంచుకొని బుల్లెట్ ప్రూఫ్ లాంటి వాహనాలను, గన్మెన్లను ఇవ్వడం జరిగింది, అలాంటి భద్రతను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగించే ప్రయత్నాలు జరుగుతాన్నాయి, ఏ హోదా ఉందని మీ సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డికి ఒక ఐపీఎస్ ఒక ఐఏఎస్ ఒక ఎమ్మెల్యేకు లాంటి సదుపాయాలు ప్రభుత్వం ద్వారా కల్పించారని అడుగుతున్నాము, వెంటనే ప్రభుత్వం స్పందించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి అన్ని విధాలుగా భద్రతను కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక నరేష్, వార్డు మెంబర్ పోలేని ప్రశాంత్, స్వేరోస్ నాయకురాలు పెరుమాళ్ళ రత్నకుమారి, నేరెళ్ల సైదులు, కాటిక యాదగిరి, బుషిపాక మహేష్, జింకల సాయి, పల్లేటి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

**పెద్దకాపర్తి, గుండ్రంపల్లి గ్రామ శివారులో**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో గల గాంధీ గుడి కి దగ్గరలో విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్ళు దారిలో ఎన్ హెచ్-65 కు పక్కన ఒక గుర్తు తెలియని మగవ వ్యక్తి శవం ఉన్నట్లుగా సమాచారం రాగా, సంఘటన స్థలాన్ని సందర్శించి శవాన్ని పరిశీలించగా సుమారు 65 నుండి 70 సంవత్సరముల వయసు ఉండి బిక్షాటన చేసే వ్యక్తిలా కనబడుచున్నది. మృతుని ఒంటిపై బ్లూ రంగులో ఢ తెలుపు రంగులో గల లుంగీ దరించి ఉన్నాడు. గుండ్రామ్ పల్లి గ్రామ శివారులో విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళ్ళు దారిలో ఎన్ హెచ్-65 కు రోడ్డు పక్కన ఒక గుర్తు తెలియని మగవ వ్యక్తి శవం ఉన్నట్లుగా సమాచారం రాగా, సంఘటన స్థలాన్ని సందర్శించి మృతుని శవాన్ని పరిశీలించగా సుమారు 55 నుండి 60 సంవత్సరముల మద్య వయసు ఉండి మతిస్థిమితం సరిగా లేక బిక్షాటన చేసే వ్యక్తిలా కనబడుచున్నది. మృతుని ఒంటిపై బ్రౌన్ రంగులో అంగీ ధరించి ఉన్నాడు. మృతిని వివరాలు తెలిసిన వ్యక్తులు ఈ క్రింది ఫోన్ నంబర్స్ కు సమాచారం తెలపగలరు.ఎస్సై చిట్యాల:8712670187 సీఐ నార్కట్పల్లి : 8712670148.

# లయన్స్ క్లబ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినీలకు సైకిళ్లు పంపిణీ

**చౌటుప్పల్,జూన్ 28, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు వారి విద్యాభ్యాసనకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విద్యను కొనసాగించేందుకు పేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ క్లబ్ సభ్యులు దాచేపల్లి రాజు సహకారంతో లయన్స్ క్లబ్ భవనం నందు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సైకిళ్లు విద్యార్థినుల చదువుకు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు. సైకిళ్లు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, చింతల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

